TIMES OF VARTHA (19-03-24)f_times of varha main (13-2).qxd 3/21/2024 6:18 AM Page 1



# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 21 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 256 | పేజీలు 06 | వెల : 6/-


## దేశంలో అందరికీ
# ఒకటే చట్టం ఉండాలి



● కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ:** ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపి 2014 ఎన్నికల కన్నా అధిక సీట్లను గెలుచుకుంటుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బుధవారం ధీమా వ్యక్తం చేశారు. అన్ని వారసత్వ పార్టీలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. లౌకిక దేశంలో ప్రజలందరికీ ఒకే చట్టం ఉండాలని విశ్వసిస్తున్న బిజెపికి ఈ ఎన్నికల్లో ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి) అజెండాగా ఉండనున్నదని ఆయన తెలిపారు. ఉత్తర్ ప్రదేశ్‌లో గత ఎన్నికలతో పోలిస్తే అధిక లోక్‌సభ స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని న్యూస్ 18 రైజింగ్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడుతూ అమిత్ షా విశ్వాసనం వ్యక్తం చేశారు. 1950 నుంచి యుసిసిని తాము లెవనెత్తుతున్నామని, దీని కోసం తమ పార్టీ పోరాడిందని షా చెప్పారు. దీని నుంచి తాము పక్కకకు తప్పుకోలేమని ఆయన అన్నారు. లౌకికవాద దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలని తాము విశ్వసిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. దేశ ప్రజలకు బిజెపి ఇచ్చే కానుకగా యుసిసిని అభివర్ణించారు. పౌరసత్వ సవరణ చట్టంపై(సిఎఎ) ప్రతిపక్షాలు ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల సిఎఎకి సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం జారీచేయడాన్ని ప్రస్తావిస్తూ దేశంలోని మైనారిటీల పౌరసత్వాన్ని సిఎఎ లాగేసుకుంటుందన్న దుష్ప్రచారాన్ని ప్రతిపక్షాలు చేస్తున్నాయని, అయితే ఎవరి పౌరసత్వాన్ని సిఎఎ తొలగించబోదని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, క్రైస్తవ, పార్శీ మతాలకు చెందిన శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం అందచేస్తామని అమిత్ షా తెలిపారు.

# ఢిల్లీలో భువనగిరి లొల్లి..

● 24 గంటల్లో మారిన సీన్

● పైళ్ల స్టాండ్ బై..

● చామల వర్సెస్ కోమటిరెడ్డి లక్ష్మి




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదాద్రి భువనగిరి జిల్లా సెగ్మెంట్‌లో రాజకీయాలు అన్యూన్యంగా మారుతుంటాయి. అవి అసెంబ్లీ ఎన్నికలైన... పార్లమెంట్ ఎన్నికలైన.. మాజీ ఎమ్మెల్యే కోమ్మిడి నరసింహారెడ్డి, మాజీ హెూం శాఖమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి శకం అనంతరం నల్లగొండ పార్లమెంట్ సెగ్మెంట్‌కు చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్‌కు భువనగిరి ప్రజలు రాజకీయంగా ఆదరించడంతో పాటు ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో వారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో అందవేసిన రాజకీయ గోల్డెన్ చేయిలా వారిదైన శైలిలో రాజకీయాలలో రాణిస్తున్నారు.

ఉదాహరణకు..

మేము అడిగింది ఏమిటి.. మీరు ఇచ్చిందేమిటి అంటూ సుప్రీంకోర్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు భువనగిరి అసెంబ్లీ ఎన్నికలైనా, పార్లమెంట్ ఎన్నికైన భువనగిరి లొల్లి ఎప్పుడు ఢిల్లీలో లొల్లి చోటు చేసుకుంటూ ఉంటున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని, ఆయన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు రాష్ట్రస్థాయిలో, కేంద్ర స్థాయిలో గాని వారిదైన శైలిలో రాజకీయ ఆధిపత్యం చెల్లాయిస్తు ఉంటారన్నది నగ్న సత్యం. ఎందుకంటే.. సత్యం కోసం హరిశ్చంద్రుడు సతీ సుతుల నెడబాసినట్లు.. సీతమ్మను రాముడు కారడవికి పంపినట్లు.. కన్నతల్లినే కాదని కర్ణుడు రాజకీయ త్యాగ చేసినట్లు.. భువనగిరి సెగ్మెంట్‌లో ఎందరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గత నాలుగు ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన నాయకులు కాంగ్రెస్ జెండాలు మోసి మోసి అవకాశాలు రాక నడి ఈడు వయస్సు నాయకులు ఎందరో ఉన్నప్పటికీ భువనగిరి సెగ్మెంట్ లోని కాంగ్రెస్ పార్టీ లీడర్స్, కేడర్స్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు దైవ సమానులుగా ఆరాధిస్తుంటారు. అది వారి ప్రత్యేకత అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఆశావాహులు ఎందరో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి అసెంబ్లీ సీటు కోసం టికెట్ ఆశించిన బీసీ అభ్యర్థి సీటు ఆఖరి నిమిషంలో మారినట్లు, భువనగిరి అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎక్కడ ప్రకటనలు రానప్పటికీ ఆయన్ని కాంగ్రెస్ పార్టీ సీటు ఇచ్చి అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు వార్తలు దుమారం లేపిన సంగతి తెలిసిందే. అయితే ఒకానొక సమయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నయ్య కొడుకుకు టికెట్ ఇస్తారని ప్రచారం జరిగింది. తదనంతరం పైళ్ళ శేఖర్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సమావేశమైనట్లు ప్రచారం సాగింది. ఆయనను భువనగిరి పాంమెంట్ సీటు దక్కవచ్చునున్న ప్రచారం ముమ్మరంగా ప్రజల్లో వెళ్లిపోవడంతో, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ్ముడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మికి భువనగిరి సీట్ కోసం ఢిల్లీలో ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అనుచరుడైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కోసం కృషి చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో నిన్నటి వరకు ప్రచారమైన పైళ్ల శేఖర్ రెడ్డి పేరు స్టాండ్ బైగా మారాడంతో చామల కిరణ్ కుమార్ రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి లక్ష్మీల మధ్య పీటముడి పడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సీటు పంచాయతీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధిస్తారా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభ్యర్థిని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా మరో 48 గంటలు వేచి చూడాల్సిందే.

# తొలి విడత నోటిఫికేషన్ జారీ..



● 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరగనున్న ఎన్నికలు

● 102 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 19న పోలింగ్

● అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు సైతం నోటిఫికేషన్ జారీ

**న్యూఢిల్లీ:** తొలి విడత సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న తొలి విడత ఎన్నికలు జరుగనున్నాయి. వీటితోపాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలు, తమిళనాడులోని విలవన్‌కోడ్, త్రిపురలోని రామ్‌నగర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్‌ను సైతం కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో తొలి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 27వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 28న నామినేషన్లను పరిశీలిస్తారు. %ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. బిహార్‌లో మాత్రం స్థానిక వేడుక నేపథ్యంలో నామినేషన్లకు ఈ నెల 28వ తేదీ వరకు గడువు విధించారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరుగనున్న సంగతి తెలిసిందే. తొలి విడతలో అత్యధికంగా తమిళనాడులో 39 స్థానాలు, రాజస్తాన్‌లో 12, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, అసోం,

మిగతా 6లో..

# రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం



హాజరైన సీఎం రేవంత్, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, సీఎస్, మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. అనంతరం గవర్నర్‌తో సీఎం రేవంత్ ఏకాంతంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఆయనకు వివరించినట్టు సమాచారం. రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు.

## ముగ్గురు గవర్నర్లు తమిళులే!

తెలంగాణ ఆవిర్భావం నుంచ ఇప్పటి వరకు రాష్ట్రానికి ముగ్గురు గవర్నర్లుగా నియమితులయ్యారు. వీరందరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనార్హం. 2014 నుంచి 2019 సెప్టెంబరు 7 వరకు ఈఎస్‌ఎల్ నరసింహన్ మొదటి గవర్నర్‌గా

మిగతా 6లో..

# పంట నష్టంపై రైతు వారీ సర్వే..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇటీవలి అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై గురువా రం నుంచి రైతు వారీగా సర్వే చేయాలని వ్యవ సా యశాఖ కార్యదర్శిని ఆదేశించినట్లు రాష్ట్ర వ్యవ సా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రక టిం చారు. సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాలని కోరినట్లు తెలియజేశారు. నివేదిక అం దిన వెంటనే సిఎం ఆదేశానుసారం నష్టపోయి న ప్రతి ఒక్క రైతుని ఆదుకోవడం జరుగుతుందని మంత్రి తుమ్మల రైతులకు భరోసా ఇచ్చారు. ఆకాల వర్షా లు ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభు త్వం సిద్దంగా ఉన్నట్టు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు నేతి బీరకాయలోని నేతి చందంగా ఉన్నాయన్నారు. గత పది సంవత్సరాల లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన అ నేక సందర్భాల లో కేవలం ఎన్నికల సంవత్సరం లో ఎకరానికి రూ.10వేల పరిహారం ప్రకటించి హ డావుడి చేసి కే వలం 150 కోట్లు మాత్రమే విడుద ల చేసారన్నా రు. తదనంతరం 350 కోట్లకి ఉతర్వ్యాలు జారీచేసి పరిహారం అందించిన పాపాన పోలేదన్నారు. అదే విధంగా అదే నెలలో అకాల వర్షాలతో మరో మారు 1,25,వేల ఎకరాల్లో పం ట నష్టం సం భవించినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గోదావరి వరదలు వచ్చిన సందర్భంగా 100కు 100% పంటలు నష్టపోయి ఇసు క మేట లు వేసిన సందర్భంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని నాయకులు ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. రుణ మాఫీ అమలు చేస్తామని గొప్ప గా చె ప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు మొదటి వి డత మాఫీని విడతకు 25వేల చొప్పున నాలుగు వి డతలగా ఇవ్వడంతో ఆ మొత్తం

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 21-03-2024
2

## కాయితీ లంబాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం




### పోడు భూముల పట్టాలను వెంటనే పంపిణీ చేయండి

### బంజారా సమాజ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాయితి లంబాడిల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని రాష్ట్ర బంజారా సమాజ్ సేవా సంఘం అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1985 సంవత్సరం నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రభుత్వాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కొన్ని సంవత్సరాలుగా లాభాన లంబాడీలు, కాయితీ లంబాడీలు సాగు చేస్తున్న పోడు భూముల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన అన్నారు. అయితే ఈ విషయమై గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సమస్యలను విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం పెంచితేనే

# ఉత్తమ ఫలితాలు సాధిస్తారు

### యునైటెడ్ వే స్వచ్ఛంద సంస్థ ద్వారా కేజీబీవీ భువనగిరిలో అభివృద్ధి పనులు, సౌకర్యాల కల్పన


### కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాయిదా సుల్తానా వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






వెనుకబడిన వర్గాల విద్యార్థినులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి నాణ్యమైన విద్యను అందించడమే కేజీబివి భువనగిరి ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థ లక్ష్యమని భువనగిరి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాహిదా సుల్తానా తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోనీ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తమ విద్యార్థినులలో సామాజిక విలువలు, ఉన్నత ఆశయాలు, సంస్కారం, వినయం, అలవర్చుకునేందుకు తమ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం కృషి చేస్తున్నాదని తెలిపారు. విద్యావ్యాప్తి కోసం ప్రభుత్వ ఏర్పాటుచేసిన గురుకులాలలో విద్యను అభ్యసించే విద్యార్థినులు గురువులను గౌరవించే విధంగా, ఉత్తమమైన విద్యను అభ్యసించి భవిష్యత్తును తీర్చిదిద్దుకునే ఆలోచనలను కల్పించడమే తమ లక్ష్యమని వాహీదా సుల్తానా వివరించారు. ఈ విద్యా సంవత్సరం తమ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 300 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారని, వారిని సంస్కార వంతులుగా తీర్చిదిద్దటమే తమ ప్రధమ లక్ష్యమన్నారు. విద్యార్థుల జీవిత ఆశయంలో ఎస్ ఎస్ సి మొదటి పరీక్ష అని ఆమె వివరించారు. అందుకోసం తమ అధ్యాపక బృందం విద్యార్థినులకు వెన్నుదన్నుగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించే విధంగా ప్రత్యేక క్లాసులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్ఎస్‌సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి భువనగిరి కేజీబీవీ పాఠశాల పేరు ప్రఖ్యాతలు తెస్తుందని ఆమె ధీమా వ్యక్తపరిచారు. ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విద్యార్థినులలో ఆత్మస్థైర్యం పెంచేందుకు కృషి చేశామని. అంతేగాక కార్పొ రేట్ స్థాయిలో విద్యను అందిం చామని వివరించారు. భువనగిరిలోని నాలుగు సెంటర్లలో తమ విద్యార్థినులు పరీక్షలు రాస్తున్నారని. పరీక్షల అనంతరం వారిని సురక్షితంగా కేజీబీవి పాఠశాలకు చేర్పించేందుకు అన్ని ఏర్పాట్లను చేశానని తెలిపారు.



### యునైటెడ్ వే ఆర్గనైజేషన్ ద్వారా భువనగిరికి కేజీబీవీలో అభివృద్ధి పనులు..

కేజీబీవీ భువనగిరి విద్యాసంస్థలలో యునైటెడ్ వే ఆర్గనైజేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సుమారు 15 నుండి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతుందని కేజీబీవీ భువనగిరి స్పెషల్ అధికారిని వాయిదా సుల్తానా తెలిపారు. విద్యార్థినుల సౌకర్యార్థం నూతనంగా రెండు షెడ్ల నిర్మాణం చేపడుతుందని తెలిపారు, డ్రైనేజీల ఆధునీకరణ, పైప్ లైన్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు సరిపడే బాత్ రూంలు, నీళ్ల ట్యాప్ల సౌకర్యం తోబాటు వంట గదిలో కావలసిన వస్తువులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్యూరిఫై వాటర్ సౌకర్యాన్ని యునైటెడ్ వే సత్యం సంస్థ కల్పిస్తుందని ఆమె తెలిపారు. మహిళా విద్యార్థుల కోసం కావలసిన సౌకర్యాలు కల్పనలో కృషి చేస్తుందని తెలిపారు. తమ విద్యాసంస్థ లో విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ప్రతిదీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో విద్యార్థినుల ఆత్మస్థైర్యంతో పరీక్షలకు సన్నద్ధమయారని కేజీబీవీ భువనగిరి స్పెషల్ అధికారిని వాయిదా సుల్తానా తెలిపారు.

## రామ్మోహన్ రావుకు నాగసూరి గౌరమ్మ సంజీవయ్య స్మారక పురస్కారం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2022 సంవత్సరానికి గాను జనరంజక విజ్ఞానం అంశం క్రింద నాగసూరి గౌరమ్మ సంజీవయ్య స్మారక పురస్కారం జనవిజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల రామ్మోహనరావు కు దక్కింది. ఈ సందర్భంగా బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో కీర్తి పురస్కార ప్రదానోత్సవంలో విశ్వవిద్యాలయం ఉప కులపతి కిషన్ రావు, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీయస్ రెడ్డి చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా పురస్కార గ్రహీత రామ్మోహన్రావుకు పలువురు జేవీవీ నాయకులు అభినందించారు.

## రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆనారోగ్యంతో మృతిచెందిన రెండు అనాధ శవాలకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియ నిర్వహించారు. గత ఐదు రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతిచెందిన రెండు అనాధ శవాలకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంత్యక్రియలు నిర్వహించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. నిజామాబాద్ నగరంలోని 1వ ఠాణా సి.ఐ విజయ్ బాబు కోరగా బుధవారం నగరంలోని దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంత్యక్రియల అనంతరం సాయిబాబు మాట్లాడుతూ..అనాధలుగా ఎవరులేని నిస్సహాయక స్థితిలో మృతిచెందిన అనాధ శవాలకు తమ సంస్థ అన్ని తామై పోలీసుల అనుమతితో అంతిమ సంస్కారాలు నిర్వహించడంలో ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం కాసుల సాయితేజ, మద్ది గంగాధర్, జయదేవ్, 1వ. ఠాణా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానిక్ బండార్ గ్రామంలో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలములోని మానిక్ బండార్ గ్రామంలో , పశువైద్య మరియు పశు సంవర్ధకాశాఖ ఆధ్వర్యములో, బుధవారం మండల పశువైద్యాదికారులు డాక్టర్ కిరణ్ పాండే, మరియు డాక్టర్ ఉమామ సహెర్, 768 పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు.వీరు వారి సిబ్బందితో కలిసి పాడి రైతుల దగ్గరకు వెల్లి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు, వినియోగం చరసుకోవాలని, పశువులు ఈ వ్యాధిబారినపడితే పాడి రైతులకు కలిగే నష్టం గురించి వివరించారు.గ్రామాలలో ప్రతి పాడిరైతు పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేయించుకునేవిధంగా ప్రోత్సహించారు. ఈ%ఴ% కార్యక్రమములో, పశువైద్యడాక్టర్లతో పాటు సిబ్బంది గంగజమున వి ఎల్ ఓ, అహ్మద్ పాషా,సుదీర్ గోపాలమిత్ర,జైల్ సింగ్,శ్రీను, గంగాధర్, లక్ష్మి, పుష్ప, మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

### బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ - బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. దిగువ ఎగువ మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల పెళ్లిళ్లు, చదువు, హాస్పిటల్ వైద్య ఖర్చుల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తే అదే అదునుగా భావించిన వడ్డీ వ్యాపారుల కోట్ల విలువైన ఆస్తులను లక్షలకు సెల్ డీడ్ చేసుకో తీరా విలువైన ఆస్తులను కాజేయ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో వినాయక్ నగర్ కు చెందిన వడ్డీ వ్యాపారి వద్ద ఒక ప్రైవేట్ ఉద్యోగి కోటిన్నర రూపాయల విలువైన ఇల్లును, యాభై లక్షల రూపాయలకు సెల్ డీడ్ చేయించారన్నారు. దీనికి మూడు రూపాయల వడ్డీ నెలకు ఇస్తున్నారు. అయితే ఆ ఇంటిపై కన్నేసిన వడ్డీ వ్యాపారి ప్రైవేట్ ఉద్యోగి లేని సమయంలో వృద్ధ తల్లి తండ్రులను పచ్చి బూతులు తిట్టి ఇంట్లోని వస్తువులను బయటికి విసిరే చేస్తానని కిరాయి వాళ్ళను సైతం ఇంటిని కాలి చేయాలని బెదిరించారన్నారు. దీంతో సదరు ప్రైవేట్ ఉద్యోగి సుభాష్ నగర్ లోగల బహుజన లెఫ్ట్ పార్టీ కార్యాలయానికి వచ్చి తన గోడును వెల్లగక్కెతే గత మూడు రోజుల క్రితం నగర ఏసిపి కి, నాల్గవ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, కావున జిల్లా పోలీసు యంత్రాంగం వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ పి జిల్లా కన్వీనర్ కె. మధు, నగర్ కన్వీనర్ టి. రాజు, నాయకులు గోవింద్ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

యాసంగిలో జిల్లా రైతాంగం పండించిన వరి ధాన్యం సేకరణ కోసం త్వరలోనే అవసరమైన అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. యాసంగి సీజన్ లో జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం లక్షా 13967 హెక్టార్లు కాగా, ఈసారి సాధారణానికి మించి లక్షా 66761 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారని కలెక్టర్ వివరించారు. 11.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా కాగా, అందులో 7.57 లక్షల మెట్రిక్ టన్నుల వరకు గంగా కావేరి, ఇతర సన్న రకాలు ఉన్నాయన్నారు. సుమారు 4.15 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యం నిల్వలు చేతికందుతాయన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన పలువురు వ్యాపారులతో పాటు కొందరు స్థానిక వ్యాపారులు సైతం ఆయా ప్రాంతాలలో రైతులను నేరుగా కలిసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా స్థానిక అవసరాల కోసం కొందరు రైతులు కూడా తాము పండించిన పంట నుంచి కొంత మొత్తాన్ని అట్టిపెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఈసారి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ కోసం మొత్తం 462 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వీటిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 417 కేంద్రాలు పని చేయనుండగా, ఐకెపి ద్వారా 39 , మెప్మా ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2,183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. త్వరలోనే అందుబాటులోకి రానున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఐఎఫ్టియులో చేరిన నవీపేట్ గ్రామపంచాయతీ కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జీపి కార్మికులు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ లో చేరారు. కార్మికులకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్ చేతుల మీదుగా ఐ ఎఫ్ టి యు కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం యూనియన్ నేతృత్వంలో ఎంపీడీవో తో పెండింగ్ వేతనాల గురించి చర్చించారు. శనివారంలోపు వేతనాలు ఇస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సుమారు 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అతి తక్కువ వేతనాలతో పస్తులు ఉంటూ పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రెగ్యులర్గా రాకపోవడంతో ఇంటి అద్దెలు, కిరాణా సరుకులు, పిల్లలకు చదువులు, వైద్యం విషయంలో కూడా అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు అమలు చేస్తున్న జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు గంగాధర్, దేవయ్య, పోశెట్టి, సాయిలు, రాములు, దేవకి, పోసాని, రాధ, లలిత, అనురాధ, పోశెట్టి, ఎల్లయ్య, గంగారం, శంకర్, చిన్న సాయమ్మ, రాజన్న, లక్ష్మణ్, లక్ష్మి పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-03-24)f_times of varha main (13-2).qxd 3/21/2024 6:18 AM Page 3



# ఇండ్ల స్థలాలు కబ్జా నుంచి కాపాడాలని తహశీల్దార్‌కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె బుధవారం మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలను కబ్జా చేస్తున్నారని కబ్జా ధారులనుంచి కాపాడాలని కోరుతూ తహశీల్దార్ సంగ మిత్ర కు వినతి పత్రం అందజేశారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులు మాట్లాడుతూ 1997 98 సంవత్సరం లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలం లేని వారిని గుర్తించి ఇవ్వడంతో సుమారు ఇరవై సంవత్సరాలు గడిసిన ఏ ఒక్కరు ఇంటి నిర్మాణం చేయక పొవడం తో ఖాళీ గా ఉన్న స్థలం ప్రభుత్వం వెనకకు తీసుకొని తిరిగి డబుల్ బెడ్ రూమ్ ఇండచి పేదలకు అప్పగించిన ఇండ్ల ప్రక్కన ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరినట్లు తెలిపారు.



## స్పందించిన తహశీల్దార్ సంగ మిత్ర

మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కాళిగా ఉన్న స్థలం లో గాని క్రీడా ప్రాంగణం లో ఏ ఒక్కరు కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు అర్ ఐ లు మన్సూర్ అలీ అజయ్ సర్వేర్ భాస్కర్ సిబ్బందితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలు పరిశీలించి మాట్లాడుతూ అనుమతి లేని కట్టడాలు ఎవరు కట్టిన ఖాళీ స్థలాలను కబ్జా చేసిన పోలీసు కేసు నమోదు చేయడం జరుగుతుందని బాటల కు అడ్డంగా ఇనుప కంచెలు వేసిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు పనులు చేసే తాపీ మేస్త్రి లను జేసిబిలు గాని డోజర్‌లు గాని అనుమతులు లేని పనులు చేసే ఏ యంత్రాన్ని కూడా వదిలి పెట్టమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ సెక్రటరీ కె కల్పన డబుల్ బెడ్ రూమ్ నివాసులు..

# ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సరైన ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న సెయింట్ థెరిస్సా, లండన్, ఎడి ఫై, బ్రైట్ ఫౌండేషన్, కేంబ్రిడ్జ్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్. యూ అధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో మండల విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రవీందర్, దేవిక మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో అక్షర స్కూల్స్ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటూ సెయింట్ థెరీసా పేరు మీద బోనఫైడ్స్ ఇస్తున్నారని, ఎటువంటి అనుమతి లేకుండా లండన్ ప్లే స్కూల్ ను నడుపుతున్నారని,ఓ పాత ఫంక్షన్ హాల్లో ఎడి ఫై స్కూల్ నడుపుతున్నారని, కనీస సౌకర్యాలు లేని కెం బ్రిడ్జి, బ్రైట్ ఫౌండేషన్ స్కూల్స్ 2024-25 అడ్మిషన్స్ చేపడుతున్నరని, విద్యార్థుల నుంచి ముక్కు పిండి మరి ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.నిజామాబాద్ నగరంలో మరికొన్ని కార్పొరేట్ స్కూల్స్ ముందస్తుగానే అడ్మిషన్లు ప్రారంభించారని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా నగరంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలకు బ్రయిట్ ఆటిజం అండ్ చైల్డ్ కేర్ సెంటర్ లో థెరపీ క్లాసులు నిర్వహిస్తున్నారని దానిని వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ సాయి, ఆకాష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానస రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కిషోర్ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మానస రెస్టారెంట్ రెండోవ బ్రాంచ్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన కిషోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ మానస రెస్టారెంట్ నూతన హంగులతో అందరికి అందుబాటులో ఉండేవిదంగా 28 ఏళ్ల అనుభవంతో రాబోయే రోజుల్లో అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీతు కిరణ్, స్థానిక కార్పొరేటర్ మీసాల సవిత, ఇల్లందుల మమతా, బీజేపీ నాయకులు భాస్కర్, హరీష్ రెడ్డి, రాజేందర్, హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పై విద్యార్థులకు అవగాహన...

## పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు...

## అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దు...

## ఓటీపీ పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బోధన్ రూరల్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బోధన్ రూరల్ ఏఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎక్కువయ్యాయని అప్రమతంగా ఉండాలని, అపరిచితులకు ఎటువంటి ఓటీపీలు, బ్యాంకు వివరాలు తెలుపొద్దని సూచించారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు,ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లింగం, కానిస్టేబుల్ నరేందర్, హరిచరణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నార

# ప్రమాదవశాత్తు కాలు జారి కుంటలో పడి రైతు మృతి

మెదక్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా చిలుపుచెడు మండలం చండూరు గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి వయసు 42 గల రైతు ప్రమాదవశాత్తు ఊరికింటలో కుంటలో కాలుజారి పడి మృతి చెందాడు కుటుంబీకుల కథనం ప్రకారం కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇంటి నుండి బయలుదేరి ప్రమా దవ శాత్తు కుంటలో పడి మృతి చెందాడు అని తెలిపారు సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.



# సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం

## సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్

## యూనియన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన నిరవధిక సమ్మె



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పెరిగిన ధరలకు అనుగుణంగా సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌల్ లు తెలిపారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ఏరియాలో నిరవధిక సమ్మె ప్రారంభించగా, పట్టణంలోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఏరియాలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల వేతనాలు డ్రైవర్లకు 32వేలు, క్లీనర్లకు 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా చాలీచాలిన వేతనాలు పొందుతూ, సింగరేణి అభివృద్ధి చెందడంలోనూ, సంస్థకు లాభాలు రావడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని, వారికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వారు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రతినెల 10వ తేదీ లోపు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమార్, శ్రీశైలం, బబ్బెర రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాలు నిర్వహించండి

## సింగరేణి సి అండ్ ఎండి బలరాం కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వేసవి కాలం కావడంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు రక్తం దొరకగా, ప్రాణాలతో పోరాడుతున్నారని, సింగరేణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం సింగరేణి సి అండ్ ఎండి బలరాం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి రామగుండం-1,2 ఏరియాలలోని వృత్తి శిక్షణ కేంద్రాలలో (ఎంవిటిసి)లో శిక్షణ పొందుతున్న, కారుణ్య నియామకాలతో నూతనంగా విధుల్లో చేరిన సింగరేణి కార్మికులతో రక్తదాన శిబిరాలు నిర్వహించి, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు అందజేయాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లో సుమారు 800 మంది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం ఎక్కిస్తూ, వైద్యం అందించబడుతుందని, అదేవిధంగా మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలకు, డయాల్ సిస్ రోగులకు, రక్తహీనత వ్యాధిగ్రస్తులకు, అత్యవసర చికిత్స వ్యాధిగ్రస్తులకు, రోడ్డు యాక్సిడెంట్ వారికి, రక్తం అవసరం ఉన్న, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా రక్తాన్ని అందజేయడం జరుగుతుందని వివరించారు. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలోని వృత్తి శిక్షణ కేంద్రాలలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందిన నూతన కార్మికులతో రక్తదాన శిబిరాలు నిర్వహించే వారిని, ప్రస్తుతం ఆ కార్మికులను రామగుండం-1,2 ఏరియాలలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారని, వారికి, అదేవిధంగా మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, రామగుండం-1,2,3 ఏరియాలలోని గనులు, విభాగాలు, ఓసిపి లలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, రక్తగ్రహీతల ప్రాణాలు కాపాడాలని కోరారు. అనంతరం సింగరేణి సిఎండి బలరాం స్పందిస్తూ, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తుందని తెలిపారు. గతంలో జైపూర్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీకి అంబులెన్స్ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు కావలసిన రక్త పరీక్షలు నిర్వహించే యంత్రాలను సైతం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన వాటి పనితీరును అడిగి తెలుసుకోగా, వైద్య పరికరాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, పరికరాలు అందజేసినందుకు భాస్కర్ రెడ్డి సింగరేణి సిఎండి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా వంశీ కృష్ణ రెడ్డి....




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వంశీ కృష్ణ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో దర్పల్లిలో ఎస్ఐగా పనిచేసిన వంశీ కృష్ణ రెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరిగిన బదిలీలో ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా బదిలీపై వచ్చారు.ఎడపల్లిలో పనిచేసిన ఎస్సై దర్పల్లి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తామని మండలంలో మట్కా, జూదం, బహిరంగ మద్యపానం వంటి వాటికి అడ్డుకట్ట వేస్తామన్నారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో చీరల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, 35 మంది నిరుపేదలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. అనంతరం ఇబ్రహీం, రాజన్న లు మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి, వారికి సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. నేటి కార్యక్రమానికి సహకరించిన మంచిర్యాల రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి కనుకుంట్ల మల్లయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా సరే దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎండి ముజాహిద్, పాలమాకుల భీంసేన్, పెద్ది భార్గవ్, మేసినేని అరుణ్, పల్లె మహేందర్, పృథ్వీ, యాదగిరి పాల్గొన్నారు.



TIMES OF VARTHA (19-03-24)f_times of varha main (13-2).qxd 3/21/2024 6:19 AM Page 4





# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

గొర్రెల పోషణ జీవనాధారంగా ఉన్నటువంటి కురుమ లకు కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుకై బుధవారం మండల పరిధిలోని గాంధారి వనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్య నేతలు, అన్ని మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, సుమారు వంద మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, గొర్రెల పెంపకమే కుల వృత్తిగా కలిగి, పూర్తి హక్కులు ఉన్నటువంటి కురుమలను వేరే సామాజిక వర్గంతో పొత్తు పెట్టి, దూరం చేయకుండా, గొర్రెల పోషణ జీవనాధారంగా ఉన్నటువంటి కురుమలను కురుమ కార్పొరేషన్ ఇవ్వాల్సిందిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, యువజన అధ్యక్షులు వేనంక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కోరే రంజిత్, కొక్కెర చంద్రశేఖర్ ప్రచార కార్యదర్శి పెద్దల సత్యం, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిర్రం రమేష్, కార్యదర్శులు ఎల్కాపల్లి వెంకటేష్, కట్ల చంద్రశేఖర్, కాళీ ప్రకాష్, జుంబి ఎల్లయ్య, మీసా కుమార్, నాయకులు దేవా మల్లికార్జున్, వెంగల కుమారస్వామి, బైరి సత్యనారాయణ, కొంగొండ సత్యనారాయణ, జుంజి తిరుపతి, జడ కుమారస్వామి, కర్రె రాజయ్య, పెద్దల శివలింగు, జడ భీరేష్, సౌద భీరయ్య, దుర్కి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గనిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి, కేకే 5 గని మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న కాసీపేట గని మేనేజర్ అల్లావుద్దీన్‌ను గని ఉద్యోగులు, నాయకులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గని మేనేజర్ అల్లావుద్దీన్ ను ఉద్యోగులు, నాయకులు నృత్యాలతో, బాణాసంచాలతో గని స్టేజి వద్ద తోడుకొని వచ్చారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గని ఉద్యోగులు అధికారులు యూనియన్ నాయకులు వివిధ అసోసియేషన్ నాయకులు మేనేజర్కు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. యూనియన్ నాయకులు దాగం మల్లేష్, మీనుగు లక్ష్మీనారాయణ, ఓడ్నాల రాజన్న, బన్న లక్ష్మణ్ దాస్ లు అల్లావుద్దీన్ ను సన్మానించి, సన్మాన పత్రాలు అందజేశారు. అనంతరం ఏఐటియుసి,ఐఎన్టియుసి, సిఐటియు, టిబిజికెఎస్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్,ఎస్టీ అసోసియేషన్ నాయకులు,వివిధ యూనియన్ల నాయకులు ఆయన గజ మాల,పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 1998 నుంచి నేటి వరకు గనిలో సుదీర్ఘ కాలం పాటు అల్లావుద్దీన్ సేవలందించారని, ఆయన సేవలను కొనియాడారు. కార్మికులు ప్రతి ఒక్కరితో అనుబంధం కలిగిన మేనేజర్ అని, అందరిని ప్రేమతో చూసే వారని తెలిపారు. అదేవిధంగా ఆయన ప్రకృతి ప్రేమికుడని, మానవత్వం కలిగిన వారని కొనియాడారు. ఎల్లప్పుడూ కార్మికుల్ని ఉత్సాహపరిచి, గనిని ఉత్పత్తిలో ముందించే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిప్ప నరసయ్య, మేడిపల్లి సంపత్, రాపర్తి శ్రీనివాస్, బత్తుల వేణు, దెబ్బటి తిరుపతి, ఆరుముళ్ళ కృష్ణ, దరవత్ తిరుపతి, బన్న లక్ష్మణ్ దాస్, సోల్లంగి శ్రీనివాస్, సమ్మయ్య, శనిగారపు రవీందర్, అబ్దులుద్దీన్, వి రాజేందర్, శ్రీహరి, పుప్పాల శ్రీనివాస్, బైరి శంకర్, కార్యాలయ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి,గని రక్షణాధికారి సునీల్ కుమార్, ఇంజనీర్లు బాబు, మధుకర్, రామకృష్ణ, అండర్ మేనేజర్లు నిఖిల్,వెంకటేష్, వంశీకృష్ణ, సుమన్,గని సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్లు వెంకటేష్, ఖాన్ గని అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారిని ఆదుకుంటానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్టే సంపత్ కుమార్ అనారోగ్యం బారిన పడగా, ఎమ్మెల్యే వివేక్ ఇటీవల సంపత్ నివాసానికి వెళ్లి, సంపత్ ను పరామర్శించారు. ఎమ్మెల్యే వివేక్ పరామర్శించడంతో సంపత్, ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవడం జరిగిందని, తన అనారోగ్య పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే వివేక్ తన స్వగృహానికి వచ్చి పరామర్శించడం తనకు ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.

# మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ పార్టీ

## తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు గారు ఎక్స్ఒఫిషియో మెంబెర్ గా పాల్గొనీ వారి ఆధ్వర్యంలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా అవిశ్వాస తీర్మానం పెట్టగా 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వగా తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

# పంట నష్టం రైతులను ప్రభుత్వమే ఆదుకుంటుంది

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

అకాల రాళ్ల వర్షాలతో పంటను నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు నిజాంపేట మండలం బచిరాజు పల్లి, జడ్చర్ తండా,కల్వకుంట నిజాంపేట ఇతర గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే నష్టపోయిన వరి పంటలను మొక్కజొన్న పంటలను పరిశీలించారు రైతులు ఆందోళన చెందవద్దని ఇది రైతు ప్రభుత్వం రైతులను కచ్చితంగా ఆదుకుంటుందని రైతులకు భరోసా కల్పించారు వెంటనే ఫోన్ ద్వారామెదక్ కలెక్టర్ కు రైతు సమస్యలను వివరించారు

# వనస్థలిపురంలో ఘనంగా అరోమా రెస్టారెంట్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ సమీపంలో బుధవారం అరోమా రెస్టారెంట్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి మధుయాష్కి గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్,జిట్టా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి నిర్వాహకులతో కలసి నూతన రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల మాంసాహార ప్రియుల కోసం రుచికరమైన అందించేందుకు రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు కదిరే అభినవ్, మామిడి సుధీర్ రెడ్డి, పోలేటి గణేష్ రెడ్డి, కుంచాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ ప్లేస్‌లో వీరంగం సృష్టించిన 18 మంది హిజ్రాలపై కేసు నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో18 వ తారీఖు సోమవారం హిజ్రాలు రెండు వర్గాలుగా ఏర్పడి అడుక్కొనే దగ్గర నా ఏరియా అంటే నా ఏరియా అని పబ్లిక్ ప్లేస్‌లో కొట్టుకున్న విషయంలో 18 మంది పైన కేసు నమోదు చేసి వారిని తుంగతుర్తి ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ, ఎస్సై, సిబ్బందులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు మధ్యాహ్నం వరకే

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ రామయంపేట నర్సాపూర్ అల్లాదుర్గం నాలుగు సెక్టార్ల పరిధిలో 10 76 అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలలో మధ్యాహ్నం వరకే తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది వేసవి కాలం దృశ్య రెండు నెలల పాటు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలు నిర్వహించాలని ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు అందాయి.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ప్రభుత్వం చెల్లించాలి

## ఇఫ్కో డైరెక్టర్ బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం పలు గ్రామాలలో అకాల రాళ్ల వర్షం పడి 82, ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఇఫ్కో డైరెక్టర్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని అన్ని గ్రామాలలో పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి ప్రభుత్వం ఇటువంటి ఇటువంటి రైతులను ఆదుకోవాలని ఎకరానికి రూ.10వేలు చొప్పున ప్రభుత్వం అందించాలని కోరారు.



# చెక్ పోస్టులను తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - రామయంపేట్ మెదక్



మెదక్ జిల్లాలోని రామంపేట మండలంలో 44 వా జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు సార్వత్రిక ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన సందర్భంలో మెదక్ జిల్లా కామారెడ్డి సరిహద్దుల్లోని దామర చెరువు వద్ద రెవెన్యూ పోలీస్ అధికారులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పంపించాలని అధికారులకు సూచించారు

# రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలీ

## భారత్ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పంట నష్టపోయిన రైతు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని భారత కిసాన్ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ ఐ గంగాధర్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రోజులుగా అకాల వర్షం పడటంతో నిజాంపేట మండలంలోని పలు గ్రామాలలో వర్షం దాటికీ మొక్కజొన్న వరి దెబ్బతిని రైతుల నష్టపోవడంతో వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు

TIMES OF VARTHA (19-03-24)f_times of varha main (13-2).qxd 3/21/2024 6:19 AM Page 5



# ఎంపీ అరవింద్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

**పసుపు బోర్డును ప్రకటనకే పరిమితం చేశాడు**

**సాగు విస్తీర్ణం తగ్గడంతోనే పసుపు ధర పెరిగింది తప్ప.. బిజెపి చేసిన గొప్ప ఏమి లేదు**

**సొంత పార్టీ వర్గాలే ఎంపీగా అరవింద్‌కు వ్యతిరేకంగా ఉన్నారు**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎంపీ అరవింద్ మాటలను నమ్మి రైతులు మోసపోవద్దని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు కేవలం ప్రకటనకే పరిమితమైందని దానిని ఎక్కడ ఏర్పాటు చేశారో చెప్పాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేసి ఆరు నెలలు గడిచిందని, ఇప్పటివరకు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టలేదని, ఎన్నికల సమయంలో మరోమారు పసుపు రైతులను బీజేపీ మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని, ఎంపీ అరవింద్ మాటలను నమ్మవద్దని గుర్తు చేశారు. అధికారికంగా బోర్డు ఏర్పాటు కాలేదని అవన్నీ వట్టి మాటలేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 85 వేల ఎకరాలలో పసుపు సాగయ్యేదని, ప్రస్తుతం కేవలం 35 వేలకు తగ్గిందని, సాగు విస్తీర్ణం తగ్గడంతోనే ధర పెరిగింది తప్ప ఇందులో బిజెపి చేసిన గొప్ప ఏమి లేదని గుర్తు చేశారు. బీజేపీ కానీ ఎంపీ అర్వింద్ కానీ చేసిన కృషి ఏమీలేదని, రైతులను మోసం చేసేందుకే పసుపు ధరను ప్రకటిస్తున్నారని, బీజేపి మాయమాటలను నమ్మవద్దని రైతులకు సూచించారు. చిత్తశుద్ధి ఉంటే రైతులకు మద్దతు ధరపై ఎందుకు చట్టం చేయలేదని ప్రశ్నించారు. దేశంలో రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా తయారుచేసిన నల్ల చట్టాలను దేశంలో రైతులు వ్యతిరేకించడంతో వెనక్కి తీసుకున్నరని, రైతులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత ఒక్క బీజేపీకే దక్కిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఎంపీ అరవింద్ తన ఐదేళ్ల పదవి కాలంలో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. అందుకే అతని ప్రవర్తనకు, విఫలమైన నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సొంత పార్టీ వాళ్లే సగానికి సగం నాయకులు, సభ్యులు తిరస్కరిస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బీన్ హొందన్, జిల్లా కిసాన్ కేతు ఆధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, సీనియర్ నాయకులు మునిపల్లి సాయి రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్..!

**పాలన చేతకాక బెదిరింపులు, హత్యాకాండకు దిగుతున్న కాంగ్రెస్**

**మెట్‌పల్లిలో బీఆరెస్ కార్యకర్తపై దాడిని తీవ్రంగా ఖండించిన నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**మెట్పల్లి డీఎస్పీకి పిర్యాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



బీఆరెస్ కార్యకర్తలపై దాడులకు దిగితే ఊరుకునేది లేదు.. కార్యకర్తలకు అండగా నిలబడతాం.. ఎవరూ భయపడవద్దు మేమున్నాం అని నిజామాబాద్ లోక్‌సభ బీఆరెస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక, ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యంకాక రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ కాలం గడుతున్నాడన్నారు. ప్రజలకప్పుడే రేవంత్ పాలన పై విసుగొచ్చేసిందన్నారు. ప్రశ్నించిన నాయకులను, కార్యకర్తలను బెదిరించడం, వారి దాడులు, హత్యాకాండలకు తెగబడే సంస్కృతిని కాంగ్రెస్ నాయకులు తెరతీశారని ఆయన మండిపడ్డారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దళితుడైన బీఆరెస్ కార్యకర్త గొర్రె రంజిత్, అతడి తండ్రి మల్లేష్‌పై కాంగ్రెస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కాట్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి చెప్పులతో, కర్రలతో దాడి చేయగా వారు తీవ్ర గాయాల పాలయ్యారని, ఈ విషయం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ద్వారా తెలుసుకున్న బాజిరెడ్డి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పిర్యాదు చేశారు. దాడికి కారణమైన కాంగ్రెస్ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని డీఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు.

## ఎల్బీనగర్ పోలీసుల తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ మద్యం సీసాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎల్బీనగర్ పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధి లోని అనుమానాస్పద పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మూడు దుకాణాల్లో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తూ ఎల్బీనగర్ పోలీసులకు పట్టుబడ్డారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్.రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ముందస్తుగా పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో మనసురాబాద్ పాత గ్రామం హనుమాన్ దేవాలయం సమీపంలో వ్యాపారం నిర్వహిస్తున్న పుచ్చల జగత్ రెడ్డి, ఎల్బీనగర్ శ్రీకాంత్ చారి విగ్రహం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు దగ్గర టీ స్టాల్ నిర్వహిస్తున్న షేక్ రహీం, ఎల్బీనగర్ కుశాల్ ఫంక్షన్ హాల్ భారత్ నగర్, కమాన్ వద్ద భీమనపల్లి యాదయ్య ఈ ముగ్గురు నిందితులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించిన ఎల్బీనగర్ పోలీసులు వారి వ్యాపారాలపై దాడులు చేసి నిందితుల నుండి 33.42 లీటర్ల మద్యాన్ని(15 బీరు సీసాలు,137 క్వార్టర్ సీసాలు) స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని,అక్రమంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధంగా మద్యం విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్. రామాంజనేయులు హెచ్చరించారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్అధికారుల దాడి

**పేకాట రాయుల్ల అరెస్ట్, నగదు స్వాదినం**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

గుత్ప కల్లడి గ్రామ సరిహద్దులో, నమ్మదగిన సమాచారప్రకారం సిపి ఆదేనుసారంపేకాటస్థావరం పై, టాస్క్ ఫోర్ అధికారులు మెరుపుదాడి నిర్వహంచారు.ఈ దాడిలో 5 గురిని ఆరెస్ట్ చేసి, 10 520 రూపాయలు స్వాధీన పరుచుకొని, తదుపరి చర్యల నిమిత్తం, మాక్లూర్ ఎస్ హెచ్ ఓ కు అప్ప జెప్పామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో టాస్క్ ఫోర్స్ ఎ సి పి విష్ణు మూర్తి, సి ఐ అంజయ్య, సిబ్బంది లక్ష్మన్, సుదర్శన్, గజేందర్, అనిల్ కుమార్,నర్సయ్య, పాల్గొన్నారు.

## కార్మికులపై హెచ్ఎంఎస్ దాడి సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:




ఏరియాలోని సింగరేణి కేకే ఓసిపి లో కార్మికులపై హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ దాడి చేయడం సరైనది కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మైనింగ్ స్టాప్ సబ్ కమిటీ నాయకులు తెలిపారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,ఓసిపి కి చెందిన మహిళ ఉద్యోగి విషయంలో జరిగిన వాస్తవాలు తెలుసుకోకుండా రియాజ్ అహ్మద్ బయట వ్యక్తులను తీసుకు వచ్చి, మైనింగ్ స్టాప్ సిబ్బందిపై, కార్మికులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.వారికి ఏమైనా సమస్యలు ఉంటే గని, ఏరియా యజమాన్యంతో సంప్రదించి, పరిష్కరించుకోవాలి తప్ప కార్మికులపై,మైనింగ్ స్టాప్ సిబ్బందిపై దౌర్జన్యం పాల్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మైనింగ్ స్టాప్ సిబ్బందికి సమస్యలపై ఏనాడు రియాజ్ స్పందించలేదని, ఒక యూనియన్ నేతగా తమాషా తెలుసుకోకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇదేవిధంగా రియాజ్ ఆమోద్ వ్యవహరిస్తే ప్రతిదాడులు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ నాయకులు వంగర రాజేశ్వరరావు, జి సత్యనారాయణ, రాణిష్ యాదవ్, మద్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5,348 వైద్యారోగ్య శాఖలో పోస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వై ద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని 5,348 పో స్టుల భర్తీకి సర్కార్ పచ్చజెండా ఊపింది. ఈ మే రకు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రజారో గ్యం, ఆయుష్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఐపి ఎం, డిఎంఇ, వైద్య విధాన పరిషత్, ఎంఎన్‌జె క్యా న్సర్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టుల ను భర్తీ చే సేందుకు ఆర్థిక శాఖ అనుమతులు ఇ చ్చింది. ఈ నియామకాలను వైద్యారోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా నేరుగా చేపట్టనున్నారు. ఇందుకో సం స్థానికత ఆధారంగా ఉన్న ఖాళీలు, రోస్టర్ పా యింట్లు, అర్హతకు సంబంధించిన వివరాలను ఆ యా విభాగాల అధిపతు ల నుంచి తీసుకోవాలని చెప్పారు. వివరాల ఆ ధారంగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సుభాష్ రెడ్డి

టైమ్ ఆఫ్ వార్త- బిక్కనూర్



ప్రఖ్యాత మెజీషియన్ సంతోష్ తమ్ముని వివాహ వేడుకల్లో రియల్ శ్రీమంతుడు సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్, రవీందర్ రెడ్డి ,నంద గౌడ్ ,ఎన్నిసార్సీ డిస్టిక్ ప్రెసిడెంట్ మహిపాల్, పెద్ద మల్లారెడ్డి సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, సతీష్ రెడ్డి, అశోక్, బోధసాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ రాకేష్ రెడ్డి జన్మదిన వేదికలు.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాక్లూర్ కేంద్రములో గల శ్రీ రుక్మిణిపాండురంగ దేవత అయ్యప్ప ఆంజనేయ పంచాయతన దేవతల మందిరం లో అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి మాదాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి తదుపరి మాదాపూర్ ప్రైమరీ స్కూల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల బీజేపీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి మదర్ డైరీ సిబ్బంది ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ లోని మదర్ డైరీ సంస్థ ఫ్రీ ప్యాక్ సెక్షన్ లో వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్న బాచారం రమేష్ తన విధులు ముగించుకొని తిరిగి ఇంటికి చేరుకుంటున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది.బీద కుటుంబానికి చెందిన బాచారం రమేష్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని లక్ష్యంతో మదర్ డైరీ ఎండి,ఫ్రీ ప్యాక్ సెక్షన్ సిబ్బంది కలసి 22.200 రూపాయలు సేకరించి మదర్ డైరీ ఎండి కృష్ణ, డీజీఎం శివకుమార్, గఫర్, సుధీర్ రెడ్డి, మురళి, వినయ్, అజ్మీర్ హరి సింగ్ నాయక్ చేతుల మీదుగా బాధితుడి భార్యకు బుధవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాములు, ఆనంద్, మదర్ డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించండి



**డాక్టర్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కూ వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రానికి చెందిన విశ్వకర్మ మన్మయ సంఘ నాయకులు బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ను కలిశారు మండల కేంద్రంలో బ్రహ్మంగారి దేవాలయానికి నిర్మాణానికి సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం మండల అధ్యక్షులు కొండపర్తి లక్ష్మణ్ చారి పట్టణ అధ్యక్షులు కుమ్మరి యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఇఎన్‌సిపై ప్రశ్నల వర్షం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

గోదావరి నదిపై ఉన్న మేడిగడ్డ బ్యారేజి కుంగిపోయిన ఘటనలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెం దిన కీలక అధికారులను గుచ్చిగుచ్చి ప్రశ్నలు వే సింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగం గా ఉన్న మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజిలకు జరిగిన నష్టాలకు కారణాలను వెలికి తీసి వాటి సమస్యలకు పరిష్కారాలు చూపేందుకు నిపుణుల కమిటి రెండవ పర్యాయం రాష్ట్రానికి వ చ్చింది. ఢిల్లీనుంచి బుధవారం మధ్యాహ్నం హై దరాబాద్‌కు చేరుకున్న కమిటి జలసౌధలోని నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయంలో సమావే శం నిర్వహించింది. ఈ సమావేశంలో మేడిగడ్డ, అన్నారం , సుందిళ్ల బ్యారేజిలకు సంబంధించిన ఇంజనీర్లను వేర్వేరుగా పిలిచి తగిన సమాచారం రాబట్టేందుకు ప్రశ్నలు వేసింది. సుమారు పుష్కరకాలం పాటు నీటిపారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా కీలక స్థానంలో ఉంటూ కాళేశ్వరం , మేడిగడ్డ బ్యారేజిలకు పునాదుల నుంచి పనులు పూర్తయ్యేదాక బాధ్యతలు నిర్వహించి ఇటీవలే ఈఎన్సీ స్థానానికి రాజీనామ చేసి ఉద్యోగ విరమణ చేసిన మురళీధర్‌ను కూడా కమిటీ సమావేశానికి పిలిపించింది. ఈ భేటీలో మురళీధర్ నుంచి ప్రాజెక్టు డిజైన్లు, ప్లానింగ్, ఆనకట్టల నిర్మాణం , పనులు నాణ్యత, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇచ్చిన నివేదికలు తదితర అంశాలపై సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరిగిన లోపాలు , మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు గుర్తించిన కారణాలు ,తదితర అంశాలపై కూడా ప్రశ్నించింది. ఇటివలే డ్యామ్ సేఫ్టి నిపుణుల కమిటీ గోదావరి నదివెంట పర్యటించి మేడిగడ్డ ,అన్నారం , సుందిళ్ల బ్యారేజిలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వచ్చింది. ఈ కమిటీ తాము మేడిగడ్డ కుంగుబాటుకు గల కారణాలు , లోపాలు తమ పరిశీలనలో దృష్టికి వచ్చిన ఇతర అంశాలను రిటైర్డు ఈఎన్సీ మురళీధర్ ద్వారా క్రాస్ చెక్ చేసుకునే ప్రయత్నం చేసింది. మరికొందరు ఇంజనీర్లను కూడా ఇవే అంశాలపై ప్రశ్నించి వారి



నుంచి కూడా తగిన అధీకృత సమాచారం రాబట్టే ప్రయత్నాలు చేసింది. సీడబ్ల్యుసి మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో వచ్చిన డ్యామ్ సేఫ్టీ నిపుణుల కమిటి మరో రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనుంది. సంబంధిత అధికారులతో విడివిడిగా సమావేశాలు సమీక్షలు నిర్వహించనుంది. నీటిపారుదల శాఖకు చెందిన ఈఎన్సీ జనరల్, హైడ్రాలజి, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ విభాగాలకు చెందిన ముఖ్య అధికారులతో సమావేశాలు నిర్వహించనుంది.

# ఇన్సులిన్‌తో చౌకబేరం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**


మధుమేహ రోగులు వినియోగించే ఇన్సులిన్‌ను అడ్డదారిలో సేకరించి, భారీ డి స్కౌంట్లకు విక్రయిస్తున్న ముఠా లను తెలంగణ పోలీసులు, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సం యుక్తంగా గుర్తించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వ హించి, అక్రమ నిల్వలను గుర్తించారు. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) అధికారులు జరిపిన దా డుల్లో హైదరాబాద్‌లోని ఆరుగురు హెూల్‌సేల్ వ్యాపారుల పై దాడులు నిర్వహించి లక్షల రూపాయల విలువైన ఇన్సులిన్ నిల్వలను స్వాధీనం చే సుకున్నారు. ఈ ఇన్సులిన్‌ను ఎలాంటి కొనుగోలు బిల్లులు లేకుండా న్యూఢిల్లీ నుండి అక్రమంగా సేకరించారు. డిసిఎ దాడుల్లో భారీ మొత్తంలో 'ఇన్సులిన్' ఇంజెక్షన్లతో పాటు ప్రీ-ఫిల్ పెన్నుల్ని గుర్తించారు. ఎలాంటి బిల్లులు లేకుండా తక్కువ ధరలకు న్యూఢిల్లీ నుండి సేకరించిన ఇన్సులిన్ ఇంజెక్షన్‌లను హైదరా బాద్‌కు చెందిన పలువురు టోకు వ్యాపారులు 40% కంటే తగ్గింపుతో విక్రయిస్తున్నారు. నగరంలోని రిటైల్ విక్రేతలతో నెట్‌వర్క్ ఏర్పాటు చేసు కుని భారీగా ఈ ఔషధాలను యథేచ్ఛగా అమ్మేస్తున్నారు. రిటైల్ మార్కెట్ ధరలకంటే తగ్గింపు ధరలతో ఈ ఔషధాల విక్రయాలు జరగడంపై పక్కా సమాచారం అందడంతో సోదాలు నిర్వహించారు. ఈ ఔషధాలు అసలైనవా కాదో నిర్ధారించాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.ఇన్సులిన్ తయారీ, నాణ్యత, ప్రామాణికతపై అధికారులు సందేహం వ్యక్తపరుస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో రూ.51.92 లక్షల విలువైన ఇన్సులిన్ పట్టుబడింది. హెూల్‌సేల్ వ్యాపారులు 40% కంటే ఎక్కువ రాయితీలతో మార్కెట్‌లో



చలామణిలో ఉన్న ప్రముఖ బ్రాండ్ల 'ఇన్సులిన్' ఇంజెక్షన్లను సేకరించారు. ముందే ఇన్సులిన్ నింపిన పెన్నులు అధికంగా ఉన్నాయి. దాడుల్లో పట్టుబడిన ఇన్సులిన్ తయారీ, నాణ్యతపై పరీక్షలు జరుపనున్నారు. డిస్కౌంట్లకు ఆశపడి నకిలీ ఔషధాలను కొనుగోలు చేయొద్దని, మందుల ప్రామాణికత నిర్ధారించుకోవాని, ఈ విషయంలో వైద్యులు, ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులు సూచిస్తున్నారు.

# సిఎం గారూ..
# రైతులంటే మీకు ఎందుకంత చిన్నచూపు?

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



రాష్ట్రంలో అకాల వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు చేశారు. ఇలాంటి సమయంలో కూడా రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎఐసిసి నాయకత్వాన్ని కలవడానికి ఢిల్లీ పర్యటనల కంటే రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి ట్విట్టర్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. 'ముఖ్యమంత్రి గారు.. రైతులంటే.. మీకు ఎందుకింత చిన్నచూపు..?' అని నిలదీశారు. ఈ ప్రభుత్వం నిన్న.. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని%ొా% నేడు.. వడగండ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా%ొా%? అన్నదాతల ఆర్థనాదాలు వినిపించవా..?? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదా..? సీట్లు.. ఓట్లు.. పంచాయతీ తప్ప.. అన్న దాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా..?? ప్రజా పాలన అంటే.. 24/7 ఫక్తు రాజకీయమేనా..? పార్టీ ఫిరాయింపులపై ఉ న్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు ?? పాడైపోయిన పంటలను పరిశీలించే తీరిక లేదా? అని దుయ్యబట్టారు. హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? అని ఎద్దేవా చేశారు. ఇంతకాలం.. పచ్చని పైర్లు ఎండుతున్నా సాగునీరు ఇవ్వడం చేత కాలేదని మండిపడ్డా రు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అని ప్రశ్నించారు. గుర్తు పెట్టుకోండి..!! ఎద్దేడ్చిన ఎవుసం రైతేడ్చిన 'రాజ్యం బాగుండద..'అని హెచ్చరించారు. అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారత 'రైతు' సమితి పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. జై కిసాన్%ొా% జై తెలంగాణ అని ముగించారు.

# వంద రోజుల్లోనే గందరగోళం!

**మూడు నెలల్లో వ్యవసాయం అతలాకుతలం**

**పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి**

**సీఎం, మంత్రులు పంటలను పరిశీలించాలి**

**నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు కుచ్చుటోపీ**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజం**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేలు చొప్పున ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వడగండ్లతో పాటుగా నీళ్లు, కరెంటు లేక ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులకు భరోసా కల్పించేందుకు సీఎం, మంత్రులు వెంటనే ఆయా ప్రాంతాల్లో పర్యటించాలని సూచించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ సరార్‌ది అన్ని రంగాల్లో మోసం, వంచన అని అన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తమంటే రాజకీయ గేట్లు ఎత్తామని రేవంత్‌రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులు బాధలో ఉంటే ఒక మంత్రి, ఎమ్మెల్యే వారికి భరోసా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. నిరుడు అకాల వర్షాలతో పంటలు దెబ్బతింటే వికారాబాద్, వరంగల్ జిల్లాలో స్వయంగా తాను, కేసీఆర్ పర్యటించి రైతులకు ధైర్యం కల్పించామని గుర్తు చేశారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ ప్రకారం ఎకరానికి రూ.2000-రూ. 2500 కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని, రైతుకన్నా మించినవాడు లేరని, ఎకరాకు రూ. 10 వేల పంట సాయం అందించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకే రోజు రూ. 1300 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. అప్పుడు ఎకరాకు రూ.10 వేలు ఇస్తే, బిచ్చం వేస్తున్నారా అంటూ ఇదే రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు అన్నారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గుర్తు చేశారు. మరి ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే మాటపై నిలబడితే రూ.10వేల కంటే ఎక్కువ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వంద రోజుల్లో అతలాకుతలం

వంద రోజుల్లో వ్యవసాయాన్ని అతలాకుతలం చేశారని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలకు తిరిగి వచ్చి వ్యవసాయం చేసే పరిస్థితి కల్పిస్తే, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం వద్దు అనే పరిస్థితులు కల్పించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు ఇదేనా ? అని ప్రశ్నించారు. జలాశయాల్లో ఉన్న నీళ్లను అంచనా వేసి రైతుల పంటల సాగుకు సూచన చేయమంటే ఒకనాడు ఈ ప్రభుత్వం సమీక్ష చేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే దురుద్దేశంతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. కేసీఆర్ అప్పులు చేశాడని అభాండాలు వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులకే రూ.16,400 కోట్లు అప్పు చేసిందని ఎద్దేవా చేశారు.

## నిరుద్యోగులకు మొండిచేయి

అరచేతిలో స్వర్గం చూపి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు నిరుద్యోగులకు మొండిచేయి చూపుతున్నారని నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ సరారు ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. గ్రూప్ 1,2,3, డీఏవో, ఎస్‌డబ్ల్యూవో, డీఎస్సీలో 5 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు కేసీఆర్ ప్రభుత్వంలో శ్రీకారం చుట్టినవేనని గుర్తు చేశారు. కానిస్టేబుల్, స్టాఫ్‌నర్సు ఉద్యోగాలు కూడా గత ప్రభుత్వానివేనని, కాంగ్రెస్ వచ్చి నియామక పత్రాలు మాత్రమే ఇచ్చిందని చెప్పారు.

# చెరువులో పడి మహిళా ఆత్మహత్య

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలం గొల్లగూడెం గ్రామం చెందిన నిరుడికిష్టమ్మ వయసు 70 గల వృద్ధురాలు చెరులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కిష్టమ్మ కుడి చెంపపై కంతి ఏర్పడి దుర్వాసన వస్తుంది దీని కారణంగా ఆమె దగ్గరికి ఎవరు రాకపోవడంతో మనస్థాపానికి గురై ఈరోజు మధ్యాహ్నం టేక్మాల్ పంతులు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు

# పంట నష్టంపై రైతు వారీ సర్వే..

అసలుకు బదులు వ డ్డీ జమైన సందర్భం ప్రతి ఒక్క రైతుకి అనుభవమేనని తెలిపారు. 2018లో ప్రకటించిన రెండవ వి డత రుణమాఫీ రూ.19,600 కోట్లకు గాను, కే వలం రూ. 9500 కోట్లు విడుదల చేసి మమ అనిపించారని, ఆ నాయకులు ఈ రోజు మొసలి కన్నీ ళ్ళు పెడుతున్నారని విమర్శించారు. రైతు బంధువిషయంలో మే నెల వరకు రైతులకు గతంలో జమ చేసిన సందర్భాలు మర్చిపోయి, ఇప్పుడు మా ర్చి నెల లోనే పథకం అమలు చేయలేదని గ గ్గోలు పెడ్తున్న బిఆర్ఎస్ నాయకులకు ఈ ప్రభు త్వ చిత్తశుద్ధిని ప్రశ్నించే అధికారం లేదన్నారు. గత ప్రభుత్వ పాపాల వల్ల ఖాళీ అయిన ప్రభుత్వ ఖజనాని క్రమశిక్షణ చర్యల ద్వారా ప్రభుత్వాన్ని న డుపుతూ జమ అవుతున్న నిధుల నుంచి అధిక భాగం రైతు బంధుకు వేచ్చిస్తున్నామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఏనాడూ రైతు కష్టాలను పట్టించుకోని అప్పటి ప్రభుత్వం గొప్పలకి పోయి నీళ్ళు అవసరంలేని సందర్భాలలో కూడా కాలువలకు నీళ్ళు విడుదల చేసి నీరు వృధా చేయడం జరిగిందన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద మొదటి పంటకే నీళ్ళు ఇవ్వని దుస్థితికి తెచ్చారని ఆరోపించారు. విద్యుత్ ఉత్పత్తిని ప్రణాళిక ప్రకారం చేయకుండా నీటిని విడుదల చేసి సముద్రంలో కలిపి నాగార్జునసాగర్ రిజర్వాయ ను ఖాళీ చేసిన పాపం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.కాంగ్రెస్ ఎప్పటికీ రైతుల పక్షపాత ప్రభుత్వమేనని వెల్లడించారు. రెండు మూడు రోజులుగా కురిసిన వర్ష%శీ% వల్ల జరిగిన పంట నష్టాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను ముఖ్యమంత్రి తో సమావేశమై సిఎం దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు అదేవిధంగా ఈ ప్రభుత్వం రైతులను కష్టకాలంలో ఆదుకునేందుకు ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. ఎన్నికల కోసం లేదా రాజకీయాల కోసం ఉత్తుత్తి మాటలు ఉత్తుత్తి పథకాలు ప్రకటించదని స్పష్టం చేశారు. అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన నేటి మాజీ మంత్రులు తెలుసుకోవాలని, ఇకనైనా వారు ప్రేలాపనలు మానుకోవల్సిందిగా మంత్రి సూచించారు.

# తొలి విడత నోటిఫికేషన్ జారీ..


(మొదటి పేజీ తరువాయి)..



మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఐదు స్థానాల చొప్పున, బిహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో 3, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో రెండు స్థానాల చొప్పున, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, నాగా లాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరుగనుంది.

# రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)..



పని చేశారు. పదేండ్ల తెలంగాణ చరిత్రలో ఐదేండ్లకు పైగా నరసింహన్ సేవలందించారు. ఆయన తర్వాత 2019 సెప్టెంబరు 8 నుంచి సోమవారం వరకు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఝూరండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణన్‌కు కేంద్రం తెలంగాణ అదనపు బాధ్యతలను అప్పగించింది. రాష్ట్రంతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## రెండు సార్లు ఎంపీగా ఎన్నిక

తమిళనాడులోని తిరువూరులో 1957 మే 4న జన్మించిన రాధాకృష్ణన్ రాజకీయ జీవితం బీజేపీ నుంచి ప్రారంభమైంది. కోయంబత్తూర్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన 1998, 1999లో రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2004, 2014,2019 ఎన్నికల్లో ఆదే స్థానం నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనతంరం తమిళనాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డు చైర్మెన్‌గా విధులు నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార□ండ్ గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066